కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 23, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## బీఆర్ఎస్‌కు మిగిలింది

# 4 నెలలే

- అధికారం ఎవడబ్బా సొత్తు కాదు
- తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి
- అశ్వారావుపేటలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు
- భారీ కార్ల ర్యాలీతో నియోజకవర్గంలో పొంగులేటికి ఘన స్వాగతం

వనం నాగయ్య, కెరటం న్యూస్

బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇంకా 4నెలలు మాత్రమే మిగులుందని... కేసీఆర్ మాయ మాటలకు కాలం చెల్లిందని... రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రాష్ట్రంలో ఎగురనుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ప్రచార కమిటీ కో-చైర్మన్‌గా ఎన్నికై తొలి సారిగా అశ్వారావుపేట నియోజకవర్గానికి విచ్చేసిన పొంగులేటికి తొలుత భారీ కార్ల ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అనేక మంది పొంగు లేటి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అశ్వారావుపేట మిగతా 2లో..





## మణిపూర్ ఘటనపై ప్రధాని

# మౌనం వీడాలి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- మణిపూర్‌లో అల్లర్లను అరికట్టలేని బిజెపి ప్రభుత్వం తక్షణమే గద్దె దిగాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సుదర్శన్ డిమాండ్

ఖమ్మం, జూలై 22, కెరటం న్యూస్

బిజెపి పాలిత రాష్ట్రం మణిపూర్ లో జరుగుతున్న అరాచకత్వంపై ప్రధానమంత్రి నోరు విప్పి మాట్లాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రం సుందరయ్య భవన్‌లో సిపియం జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లడుతూ, మణిపూర్ ఘటన దేశాన్ని కలిచి వేసినా, కనీసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం, మహిళల పట్ల బిజెపి ప్రభుత్వ వైఖరి అర్థమవుతుందని, బిజెపి పాలిత ప్రాంతమైన మణిపూర్ లో మహిళలకు రక్షణ లేదని నేడు జరిగిన సంఘటనతో అర్థమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన జరిగి 75 రోజులు గడుస్తున్నా కనీసం ప్రధానమంత్రి మిగతా 2లో..

## ఖమ్మంలో 10వేల మందికి లైసెన్స్‌లు

# ఇవ్వడమే మా కర్తవ్యం

- సెప్టెంబర్ 23 వరకు ప్రతి రోజూ ఈ ప్రక్రియ కొనసాగుతుంది
- కేవలం 15రోజుల్లోనే మొత్తం 2వేల మందికి లైసెన్స్
- ఎల్ఎల్ఆర్‌లు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని యువతకు డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే బాధ్యత నేను తీసుకున్నానని, 10వేల మంది లైసెన్స్ లేకుండా ఉన్నారన్న అంచనా మేరకు వారందరికీ లైసెన్స్ ఇవ్వడానికి పువ్వాడ ఫౌండేషన్ ముందుకు వచ్చిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వీడీఓస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి మిగతా 2లో..

## మణిపూర్ ఘటన యావత్ దేశానికే

# మాయని మచ్చ

- దోరెపల్లి శ్వేత, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్

3లో



## బీఆర్ఎస్‌కు మిగిలింది

# 4 నెలలే







(మొదటిపేజీ తరువాయి..)

మండలంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఈనెల ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ జనగర్జన సమావేశం రాష్ట్ర రాజకీయ సమీకరణాలను మార్చిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం సభను విజయవంతం కాకుండా చేసేందుకు విఫలయత్నం చేశారన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఎన్ని అడ్డంకులు పెట్టినా తమ సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు. బంగారు తెలంగాణ సాధిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ కి కృతజ్ఞతగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాలను కానుకగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఒకప్పుడు శ్రీనివాసరెడ్డి కొందరికి నాయకుడని కాంగ్రెస్ లో చేరాక ఇప్పుడు అందరివాడయ్యాడని, పాత, కొత్త కార్యకర్తలు అందరూ కలివిడిగా కలిసి పనిచేయాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతున్నారన్నారు. నాయకులు అలుపు లేకుండా పోరాడి రాష్ట్రంలో కాంగ్రెస్ ని అధికారంలోకి తెస్తే, తెలంగాణలో రామరాజ్యం ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. కాంగ్రెస్ లో ఒకటే గ్రూప్ ఉందని అది రాహుల్ గాంధీ గ్రూప్ అని ఆయన అన్నారు. మైనార్టీలకు మేలు జరిగింది కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని, కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పాలన సాగుతుందన్నారు. బీజేపీ కి బీఆర్ఎస్ బీ టీమ్ అని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బయటకు కొట్టుకున్నట్టు నటించినా లోపల ఇద్దరూ ఒకటే అని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలపై జరుగుతున్న దాడులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి జరిగితే తానే ప్రత్యక్షంగా వచ్చి కార్యకర్తలకు అండగా నిలుస్తానని ఆయన కార్యకర్తలకు అభయం ఇచ్చారు. కొంతమంది పోలీస్ అధికారులు ప్రభుత్వానికి తాబేదార్లుగా పనిచేస్తున్నారని, అధికారం ఎవడబ్బా సొత్తు కాదని, నాలుగు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, తమ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన అధికారులను గుర్తుపెట్టుకొని మరీ తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు జారె ఆదినారాయణ, టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ, జూపల్లి రమేష్, ములకలపల్లి మాజీ జడ్పిటిసి బత్తుల అంజి, మొగళ్ళపు చెన్నకేశవరావు, సర్పంచ్ అట్టం రమ్య, ఎంపీటీసీ వేముల భారతి, ఉప సర్పంచ్ రేమళ్ల కేదార్నాథ్, అల్లాడి వెంకట రామారావు, జూపల్లి ప్రమోద్, గోపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై ప్రధాని

# మౌనం వీడాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఘటనపై మాట్లాడకుండా ప్రతిపక్షాలు ఎంత మొరపెట్టుకున్నా మణిపూర్ అల్లర్లకు సంబంధం లేనట్టుగా దేశ ప్రధాని వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళల పట్ల దాడులు, అత్యాచారాలు, హత్యలు అత్యధికం అవుతున్నా, కనీసం రక్షణ కల్పించలేని కేంద్ర ప్ర భుత్వం దేశంలో ఉండడం దురదృష్టకరమని, రానున్న కాలం లో మహిళల భద్రత పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉండబోతోందని అర్థమవుతుందని వారు తెలిపారు. మణిపూర్ లో ముగ్గురు గిరిజన మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించి సామూహిక అత్యాచారం చేయడాన్ని యావత్ భారతదేశం అసహ్యించుకుంటోందని, యిందుకు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధాన కారణమని విమర్శించారు. బిజెపి భేటీ పడావో, బేటి బచావో అనే నినాదం మాటలకే పరిమితంగా ఉన్నదని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించలేని రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీకి గత మూడు నెలల నుండి మణిపూర్ను సందర్శించడానికి సమయం దొరకడం లేదు కానీ, విదేశీ పర్యటనలు, దేశంలో వివిధ రాష్ట్రాల్లో పర్యటనలు చేయడానికి సమయం దొరుకుతుందన్నారు. బిజెపికి ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. మణిపూర్లో జరిగిన ఘటనను దేశ ప్రజలందరూ ఖండించాలని కోరారు. మణిపూర్‌లో వందలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది నిరాశ్రయులు అయ్యారని, మణిపూర్‌లో ఏం జరుగుతుందో, ఏం చర్య తీసుకుంటున్నారో ఇప్పటివరకు దేశ ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేని దుస్థితి నేడు దేశంలో నెలకొని ఉందని విమర్శించారు. మణిపూర్‌లో మహిళలపై ఇలాంటి ఘటనలు వందలాది జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా ప్రకటించడం సిగ్గుచేటని, అల్లర్లను నివారించలేని బిజెపి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మణిపూర్ అల్లర్ల ద్వారా రాజకీయంగా లబ్ది పొందడానికే అక్కడ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. సుదర్శన్ మాట్లాడుతూ, మణిపూర్ ఘటనపై 25న ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మణిపూర్ ఆదివాసులకు సంఘీభావంగా కార్యక్రమాలను జిల్లాలో చేయాలని అన్ని జిల్లాలు చేయాలని పార్టీ సభ్యులు, ప్రజా సంఘాలు, వామపక్ష శ్రేయోభిలాషులు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. 54 శాతానికి పైగా ఉన్న మైథిలి కులస్తులకు కుకీ, నాగా గిరిజన తెగల మధ్య బిజెపి తన రాజకీయ లబ్ధి కోసం చిచ్చు పెట్టిందని విమర్శించారు. గిరిజన చట్టాలను అతిక్రమించి మైతీలను గిరిజనలుగా మార్చడానికి ఒడిగట్టిందని తెలిపారు. ఆదివాసీలను అడవుల నుంచి దూరం చేస్తుందని పేర్కొన్నారు. దీన్ని ప్రతిఘటించిన కుకి, నాగ తెగలపై మతోన్మాద శక్తులు బిజెపి అండతో రెండున్నర నెలలుగా తీవ్రమైన దాడులకు తెగబడుతున్నాయని విమర్శించారు. గృహ దహనాలు చర్చీలతో పాటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నాయని తెలిపారు. ఈ హింసాత్మక ఘటనలకు కేంద్రం, మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు బాధ్యత వహించి, దోషులను శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని, అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పాలని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బండి రమేష్, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, వై విక్రం, సిహెచ్. కోటేశ్వర రావు, కళ్యాణం వెంకటేశ్వరరావు హాజరైనారు.

## ఖమ్మంలో 10వేల మందికి లైసెన్స్‌లు

# ఇవ్వడమే మా కర్తవ్యం

(మొదటిపేజీ తరువాయి..)

చొరవతో పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత లైసెన్సు లో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. ఆన్లైన్ చేసుకున్న వారికి నేడు లెర్నింగ్ లైసెన్స్(ఎల్ ఎల్ ఆర్) ధృవ పత్రలను శనివారం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు స్వయంగా పత్రలను పంపిణి చేశారు. గడచిన మూడు రోజులుగా ధరఖాస్తు చేసుకున్న వారికి నేడు 602 మంది ఎల్ ఎల్ ఆర్ కు దరఖాస్తు చేసుకోగా, నేటి వరకు మొత్తం దాదాపు 2వేల మంది ఎల్ ఎల్ ఆర్ లైసెన్స్ పొందడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖమ్మం లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉన్నారని ఒక సర్వే ప్రకారం తెలుసుకున్నానని వారందరికీ లైసెన్స్ ఇప్పించాలని దృఢంగా నిశ్చయించుకున్నామని వివరించారు. మా ఫౌండేషన్ ద్వారా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అయ్యే ఖర్చును భరిస్తున్నామని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనేదే నా సంకల్పం అన్నారు. చాలా జిల్లాల్లో ఇటువంటి కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రజా ప్రతినిధులు ముందుకొచ్చి ప్రారంభించారని, చాలా మంది లైసెన్స్ కోసం అప్లై చేసుకోవాల్సిన అవసరం ఉందని వారందరికీ లైసెన్స్ ఇవ్వడం రవాణా శాఖ మంత్రిగా నా బాధ్యత అన్నారు. ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ఈ మహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పౌరుడు తప్పనిసరిగా కలిగి ఉండాల్సింది డ్రైవింగ్ లైసెన్స్ అని అన్నారు.

ఇటీవలే కాలంలో ముఖ్యంగా యువత ఎక్కువ శాతం వాహనాలు నడుపుతున్నారని, అలాంటి వారు తప్పక లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు. లైసెన్స్ పొందాలంటే చాలా సమయం వేచి ఉండాలనే కారణంతో చాలా మంది తీసుకోవడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలా అనేక మంది వివిధ ఘటనలలో అనుకొని ప్రమాదాల్లో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని పేర్కొన్నారు. అలాంటి వారి కోసమే డ్రైవింగ్ లో పలు సూచనలు, సురక్షిత డ్రైవింగ్ కోసం లైసెన్స్ తీసుకుని సురక్షితంగా ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వగలగటం చాలా సంతృప్తిగా ఉందని, ఈ అవకాశాన్ని లైసెన్స్ లేని వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ మేళా ప్రారంభించిన పదిహేను రోజుల్లోనే



దాదాపు 2వేల మందికి లైసెన్స్ ఇవ్వాగలగడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, అర్ టీ ఓ కిషన్ రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, ఎంవీఐ ఆచంట వరప్రసాద్, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, కృష్ణ, కన్నం ప్రసన్న కృష్ణ, పిన్ని కోటేశ్వరరావు, రావూరి సైదుబాబు, తన్నీరు శోబారాణి, సైదా రావు తదితరులు ఉన్నారు.

# సత్తుపల్లి దొర సండ్రను సాగనంపుతాం

- దొంగ దీక్షలతో తెలంగాణ రాలే!
- అమరవీరుల త్యాగాలతో తెలంగాణ వచ్చింది
- తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- తెలంగాణ రాష్ట్ర దొర కేసీఆర్‌ను, సత్తుపల్లి దొర సండ్రను సాగనంపుతాం
- రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటం ఏకైక లక్ష్యం...
- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సత్తుపల్లి నుండి, కెరటం న్యూస్ ప్రతినిధి

కేసీఆర్ నీ దొంగ దీక్షల వలన తెలంగాణ రాష్ట్రం రాలేదని... అమరవీరుల త్యాగాల వలన తెలంగాణ సిద్దించిందని.. రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీని సోనియా గాంధీని మరిచి కాంగ్రెస్ పార్టీపై విమర్శ చేయటం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివా సరెడ్డి అన్నారు. సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్‌లో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరికల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ డిసిసిబి చైర్మన్ విజయబాబు, టీపీసీసీ ప్రచార కార్యదర్శి కోటూరు మానవతారాయ్, కాంగ్రెస్ నాయకులు కొందూరు సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్న సభలో పొంగులేటి మాట్లాడుతూ.. జిల్లాలో కొందరు డబ్బు, అధికార మదంతో మాట్లాడుతున్నారని, తెలంగాణలో రాష్ట్రంలో కేసీఆర్ దొరల వ్యవహరిస్తుంటే సత్తుపల్లిలో సండ్ర దొరల వ్యవహరిస్తున్నారన్నారు. ఇద్దరు దొరలను రాబోయే 60 రోజుల్లో ఇంటికి పంపుతామని వ్యాఖ్యానించారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం తెచ్చే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు, నాలుగు వేల రూపాయలు పింఛన్, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్తుతో కూడిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలు చేరుస్తుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు అందరూ కలిసి మెలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం స్థానిక నాయకు లు శ్రీనివాసరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముగ్గురు వార్డు కౌన్సిలర్లతోపాటు, మాజీ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సత్తుపల్లి నియోజక వర్గంలోని అన్ని మండలాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ గా నియమితులై సత్తుపల్లికి తొలిసారిగా పొంగులేటి విచ్చే సిన సందర్భంగా ఈ ర్యాలీని నిర్వహించారు. అదేవిధంగా నూతనంగా సత్తుపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన క్యాంప్ కార్యాలయన్ని పొంగులేటి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,18 వార్డ్ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, మంద పాటి పద్మా జ్యోతి, రవీందర్ రెడ్డి, మంద పాటి ముత్తారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడతనేని అప్పారావు, కాపా సుధాకర్, అడపా చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు సాల్మన్ రాజ్, అప్పారావు, శివ వేణు, పలువురు కాంగ్రెస్ పార్టీ ము ఖ్య నాయకులు కార్యకర్తలు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.









# మణిపూర్ ఘటన యావత్ దేశానికే మాయని మచ్చ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

'భారత దేశం నా మాతృభూమి.. భారతీయులందరూ నా సోదర, సొదరీమణులు..నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం...' ఈ ప్రతిజ్ఞ దేశంలోని ప్రతీ పౌరుడూ తన చిరుప్రాయంలోనే అనేక ఏండ్ల పాటు నిత్యం పటించిన దివ్యమైన పలుకులు.. మరి నేడు దేశంలో జరుగుతున్న అమానవీయ దాడులు, మానవత్వానికి మాయని మచ్చలా ప్రపంచం ముందు మన దేశం పరువు పోయేలా మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారాలకు ఒడిగట్టిన ఉన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదెవరు..? తమ్ముడు, తండ్రి కండ్లముందే ఇరవై ఏండ్ల యువతిని వివస్త్రను చేసి, నగ్నంగా ఊరేగించి, అలా కూడా వదల కుండా పదుల సంఖ్యలో అత్యాచారాలకు పాల్పడిన మానవ మృగాలను ఏమనాలి.. ఎలా శిక్షించాలి.. అందుకే బరితెగించి భరతమాత గుండెలపై తంతున్న ఒక రకమైన ఉగ్రమూకను అరికట్టే చర్యలు తీసుకోలేమా..? సృష్టికి మూలమైన స్త్రీ జాతిని ఇంతలా అవమానించిన తీరు బహుశా ఈ నాగరిక ప్రపంచంలో మరెక్కడా ఉండక పోవచ్చు. ఇంతటి దురాగతానికి ఒడిగట్టిన మానవ మృగాలను అరెస్టు చెయ్యడానికి మణిపూర్ పోలీసులకు 70రోజులైనా దొరకలేదంటే ఏమనుకోవాలి. సాక్షాత్తూ భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం, మణిపూర్ లో జరిగిన ఘటన పూర్తిగా రాజ్యాంగ ఉల్లంఘనే అని చీఫ్ జస్టిస్ ఆందోళన వ్యక్తం చెయ్యడం ఇక్కడ గమనించాల్సిన విషయం. మణిపూర్‌లో ఇంతటి ఘోరానికి బలైన మహిళలు భరతమాత బిడ్డలు కారా..?వారికి ఈ దేశంలో బతికే హక్కులేదా..? సాక్షాత్తూ ఓ భారత సైనికుని భార్యకే ఇంతటి ఘోర అవమానం ఎదురైందంటే ఇంతకు మించిన అవమానం మరొకటి ఉండదు. నాడు కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చెయ్యకుండా శత్రువులను మట్టుబెట్టిన సైనికుడు జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. దేశం కోసం ఒక పెద్ద యుద్ధాన్ని గెలిచాను కానీ, నా భార్యను, కుటుంబాన్ని, ఒక గ్రామాన్ని కాపాడుకోలేకపోయానని కన్నీటి పర్యంతమయ్యాడు. నిండు గర్భిణి అని కూడా చూడకుండా బిల్కిస్ బానో పై అత్యాచారం చేసిన నిందితులకు పూలమాలలు వేసి ఊరేగించుకున్న సమాజంలో ఇంతకు మించిన ఘోరాలు కాక మరేం ఆశించలేం. ఒలింపిక్ విజేతలైన రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన ఆరోపణలు వచ్చిన దేశంలో ఇంతకన్నా మరే మంచి ఘటనలు జరుగుతాయని ఊహించుకోలేం. మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలు, కుటుంబ సభ్యుల ముందే అత్యాచారాలకు ఒడిగట్టే మానవ మృగాలను డెబ్బై రోజులైనా అరెస్టు చేయలేదంటే దేశం ఎటు వైపు వెళుతోందో అర్ధం కాని పరిస్థితి నెలకొంది. ఇంత ఘోరకలి గురించి పార్లమెంటులో చర్చించాలని విపక్షాలు పట్టుబడితే కేవలం ఒక్క నిమిషం కూడా సమయం ఇవ్వని మన పాలకులు మహిళల పట్ల ఏ విధమైన గౌరవం కలిగిఉన్నారో ఒక్క మాటలో అర్ధం చేసుకోవచ్చు. నాలుగు నెలలుగా జరుగున్న అమానవీయ ఘటనలకు ఇప్పటికే 150మంది మరణిస్తే కూడా మన పాలకులు చీమ కుట్టినట్టు కూడా స్పందన లేకుండ పోయిన వేళ సభ్యసమాజం, ప్రపంచం యావత్తూ సిగ్గుతో తలదించుకునేలా జరుగుతున్న ఈ ఘటనలు ఇంకెన్నాళ్లు. మణిపూర్‌లో ఇప్పటికే వందల మంది యువతులపై సామూహిక అత్యాచారాలు జరిగినట్టు ఆరోపణలు వస్తున్న వేళ పాలకుల మౌనాన్ని ఎలా అర్ధం చేసుకోవాలి. సాటి మనిషిని మనిషిగా గౌరవించని పరిస్థితుల్లో ఉన్నాము. అందుకే కుల, మత, ప్రాంతీయ, పేద, ధనిక బేధాలు, లేకుండా మహిళల కోసం ప్రత్యేక చట్టాలు చేసి, వారి భద్రతకు పనిచెసే వారే రాజకీయాలలో ఉండేలా ప్రజలు ఎన్నుకోవాలి. ఓటు వేయించుకునే సమయంలో మహిళలను గౌరవించే రాజకీయ నాయకులు అన్ని సందర్భాల్లోనూ మహిళాలోకానికి భద్రతగా నిలవాలి. అప్పుడే నిజమైన దేశగౌరవం పెరుగుతుంది. తరతరాలుగా మహిళల పట్ల జరుగుతున్న సాంఘిక దురాచారాలు, మూఢాచారాల పట్ల ప్రజలకు, ముఖ్యంగా మహిళా లోకానికి భరోసానిచ్చే నాయకులను ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలి. అప్పుడే మహిళా లోకానికి నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్టు. లింగ సమానత్వం కాపాడినట్టు అవుతుంది.

# మహిళాసాధికార దిశగా టీఎన్జీవో మహిళా విభాగం







## టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి మహిళా విభాగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాబాసు జ్యోతి,ఇ.స్వప్నల ఆధ్వర్యంలో ఈసీ కార్యవర్గ సమావేశం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్.సాగర్‌లు హాజరయ్యారు. కార్యవర్గ సమావేశంలో మహిళవిభాగం ను ఉద్దేశించి అఫ్జల్ హసన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా టీఎన్జీవో యూనియన్ ఖమ్మం జిల్లాలో మహిళావిభాగం ను ఏర్పరిచినట్లు తెలిపారు.పురుషులతో సమానంగా పనిచేస్తూ మహిళా ఉద్యోగులు గౌరవించబడుతున్నట్లు చెప్పారు.యూనియన్ లో గత రెండేళ్లుగా మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. మహిళా విభాగం ఏర్పడ్డ తర్వాత రెండు మహిళాదినోత్సవ కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నామని అలాగే బతుకమ్మ పండుగా పురస్కరించుకొని మహిళా ఉద్యోగులందరికీ చీరలను సరేగా ఇచ్చి గౌరవించుకున్నామని ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చినట్లు తెలిపారు. మహిళలు వేటిలో తక్కువ కాదని సుమారు 38 మంది వివిధ శాఖల ఉద్యోగులతో జంబో కార్యవర్గంను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మహిళా విభాగం అధ్యక్ష,కార్యదర్శులు గా శాబాసు జ్యోతి, ఇ.స్వప్న శక్తివంచన మేరకు మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. కేంద్ర సంఘం ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన పురుషులతో సమానంగా వారికీ తగిన గౌరవం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వారికీ ఆటలపోటీలతోపాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధవహిస్తూ యూనియన్ ఆధ్వర్యంలో టీఎన్‌జీఓ ఫంక్షన్ హాల్ నందు యోగ శిక్షణ తరగతులను ప్రారంభించినట్టు తెలిపినారు. మహిళా ఉద్యోగుల సమస్యలను జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కరించటం జరుగుతుందని వారు నిర్భయంగా పనిచేసుకోవాలని ఎల్లపుడు వారికీ అండగా టీఎన్‌జీఓ యూనియన్ ఉంటదని భరోసా ఇచ్చారు. ఉద్యోగ సమస్యలే కాకుండా కొంతమంది మహిళా ఉద్యోగుల వ్యక్తిగత సమస్యలను కూడా యూనియన్ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించటం జరిగిందని తెలియ చేసినారు. జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని .ప్రభుత్వం ప్రతిష్ఠక్మకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు పరీక్షలు చేయించుకోవాలని కోరినారు .త్వరలో టీఎన్‌జీఓ యూనియన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపినారు ..అనంతరం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్ సాగర్ సహకారంతో మహిళా ఉద్యోగులకు ప్రత్యేక ప్రాధాన్యత పొందుతున్నట్లు చెప్పారు.మహిళా సాధికారత దిశగా మహిళా ఉద్యోగులు తమ అడుగులు వేస్తున్నారని ,మహిళా దినోత్సవం రోజున మహిళా ఉద్యోగులలో ఐక్యతను నింపుతూ క్రీడాపోటీలు నిర్వహించడం,ప్రతి ఉద్యోగికి చీరను అందజేసి అడబిడ్డగా అధరించడం హర్షణీయం అన్నారు.బతుకమ్మ, మాతృదినోత్సవం వంటి కార్యక్రమాల్లో తమనుగౌరవిస్తూ, సన్మానించబడుతున్నట్లు తెలిపారు.సమావేశంలో పలువురు మహిళలు మాట్లాడుతూ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ తమ ఆత్మగౌరవానికి పెద్ద పీఠ వేస్తూ,మహిళా ఉద్యోగులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు.తరువాత యూనియన్ బాధ్యులను ఘనంగా సన్మానించయారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.ప్రసాద్ రావు,హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు నీరుకొండ చంద్ర శేఖర్, కోశాధికారి భాగం పవన్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. మజీద్,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, మహిళా విభాగం వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షురాలు సాయి శిరిణ్మయి, మహిళావిభాగం కోశాధికారి జ్యోతి,అసోసియేట్ అధ్యక్షురాలు స్వర్ణ లత, నేలకొండపల్లి యూనిట్ అధ్యక్షులు లావణ్ కుమార్,రూరల్ యూనిట్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కల్లూరు కార్యదర్శి సవర్జన్ పాల్, మెడికల్ ఫోరమ్ అధ్యక్షులు బుద్ద రామకృష్ణ, పురుషోత్తం రెడ్డి, లక్ష్మి, అశ్విని, జ్యోత్స్న, విజయకుమారి, నాగమణి, శ్వేత, వసంత, అరుణ, భవాని, పద్మావతి, శ్రీలక్ష్మి, ఝాన్సీ, స్వర్ణ, ఉమారాణి, అఖిలా బేగం, సౌజన్య పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటన సిగ్గుచేటు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రదేశంలో మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అవమానియా ఘటన సిగ్గుచేటు అని, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రధాన నేరస్తులని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ బద్రు నాయక్, మహాజన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బండి రవి, టీజేఎస్ నగర అధ్యక్షుడు జంగిపల్లి రవి, విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు జి.నరేందర్, జిల్లా లీగల్ అడ్వైజర్ ఎస్‌కె నజీమా విమర్శించారు. మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్ర హైకోర్టు తీర్పు అనంతరం మారిన ఉద్రిక్త పరిస్థితుల మధ్య మే 3న అక్కడ కేంద్ర బలగాలను మోహరించినప్పటికి, మే 4న ప్రస్తుతం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన జరిగిందని, ఇది పోలీసులు ఎదుటే జరగటం, మే 18న జీరో ఎఫ్ఐఆర్ నమోదు కావటం ఈ క్రమంలోనే మణిపూర్ ముఖ్యమంత్రి రెండుసార్లు ఢిల్లీ రావడం, ప్రధాని తోపాటు కేంద్ర హెూం మంత్రిని కలవడం, అక్కడి వివరాలు అందించడం, ప్రధాని విదేశీ పర్యటనలు, దేశంలో వివిధ రాష్ట్రాలలో సభలలో పాల్గొనడం. మణిపూర్‌లో ఈ ఉదంతం గురించి తెలిసిన మౌనవహించటం వెనుక వీరి ఉద్దేశం ఏమిటి అనేది స్పష్టమైందన్నారు. మే పాల్గొన్న చోటు చేసుకున్న ఉదాంతం జులై 19 బయటపడటంతో ప్రధాని ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారే అధికారంలో ఉందని, ఈ ఘటనకు వారే బాధ్యులు మాత్రమే కాకుండా నేరస్తులు కూడా అని దుయ్యబట్టారు. గిరిజన రాష్ట్రపతి దీనిపై మౌనం వహించడం సమంజసంగా లేదని, మహిళా కమిషన్ స్పందన సైతం డబల్ ఇంజన్ సర్కార్కు అనుకూలంగానే ఉండటం విచారకరమన్నారు. వెంటనే మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అక్కడ రాష్ట్రపతి పరిపాలన పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కోటేష్ నాయక్, ఉపాధ్యక్షుడు జంపా నాయక్, జిల్లా గౌరవ అధ్యక్షుడు రాము నాయక్ , నాయకులు మదన్ నాయక్, నాగేశ్వరావు నాయక్, నరసింహారావు నాయక్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర్లు కుటుంబానికి మల్లు నందిని పరామర్శ

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పిడకల వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారని తెలిసి వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క ఈకార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గంగసాని రాఘవరావు,డి సి జి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు వంగాల రామారావు దామాల బాబు అచ్చయ్య ముష్టికుంట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లల మరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# జీపీ కార్మికుల సమ్మెకు ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతు

**వనం నాగయ్య, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ కార్మికులు పది హేడవ రోజు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ ఆమ్ ఆద్మీ పార్టీ మధిర అసెంబ్లీ ఇంఛార్జి గంధం.పుల్లయ్య మరియు అప్ నాయకులు ఏర్రుపాలెం మండల కేంద్రము లో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల శ్రమ దోపిడీ కి గురి అవుతున్నారు అని, పంచాయితీ కార్మికుల కు ముల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,అదే విధంగా జి.ఓ నెం.51 రద్దు చేయాలని ,కార్మికులకు ప్రమాద భీమా వర్తించేలా తగిన చర్యలు తీసుకోవాలని,వారి యొక్క జీవనోపాధికి తోడ్పడే విధంగా రెగ్యులర్ చేయాలని, సమ్మెలో బాగంగా ఏవైతే న్యాయమైన డిమాండ్లను సత్వరమే ప్కరించలని డిమాండ్ చేశారు ఇ కార్యక్రమంలో అప్ నాయకులు పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.



# మణిపూర్ దాడులు, హత్యలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మణిపూర్ రాష్ట్రంలో కుకీలు, మైతీ జాతులకు వైరుధ్యాలు సృష్టించి మారణ హోమంగా మార్చిన బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్), ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు), ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మనుదగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. గత మూడు నెలలుగా మణిపూర్‌లో మారణ హోమం జరుగుతున్నారు. మే మూడో తేదీన మణిపూర్లో కుకీ తెగకు చెందిన మహిళలను నగ్నంగా ప్రదర్శించి, లైంగిక వేధింపులు చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశ రక్షణలో భాగస్వామిగా ఉన్న భారత దేశ సైనికుని భార్యకు రక్షణ లేని భారతదేశంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ పాలించే హక్కు లేదన్నారు. మణిపూర్ రాష్ట్రం రావణ కష్టంలా మార్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటివరకు మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. మణిపూర్ ఘటనకు నైతిక బాధ్యత వహించి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి రణబీర్ సింగ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2002 గుజరాత్ మారణ హోమాన్ని గుర్తు చేస్తున్నది. ఇండ్లపై దాడులు, కూల్చివేయడం, హత్యలు, సామూహిక అత్యాచారాలు, ప్రార్థనాలయాల కూల్చివేత జరుగుతున్నా కేంద్రం మాట్లాడకుండా చోద్యం చూస్తుందన్నారు. కుకీ ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారానికి హత్యలకు పాల్పడిన వీడియోలు బయటకు వచ్చిన తర్వాత తప్ప మోడీ నోరు విప్పలేదు. అప్పుడు కూడా మూడు నెలలుగా జరుగుతున్న మారణకాండను ఖండించలేదు. ఘర్షణలకు కారణమైన విషయం పట్ల తన వైఖరిని ప్రకటించలేదు. అత్యంత వెనుకబడిన కుకి ఆదివాసి తెగ మనుగడకు ఇవ్వాల్సిన భద్రత ను ఇవ్వడం లేదు. పైగా మైతీ తెగ చేస్తున్న దాడులను చూసి చూడనట్లు వ్యవహరిస్తుంది. మైతీ తెగలో మెజార్టీగా హిందువులు, కొద్దిగా క్రిష్టియన్లు, ముస్లింలు ఉన్నారు. కానీ కుకీ తెగలో మొత్తంగా క్రిస్టియన్ లే ఉన్నారు. దీంతో వీరిని లేకుండా చేయడానికి ఇండ్లు ధ్వంసం చేయడం, తగలబెట్టడం, హత్యలు చేయడం, చర్చిలు కూల్చివేయడం, వారు ఉన్న ప్రాంతాల నుండి బయటకు తరిమేయడం చేస్తున్నారు. మణిపూర్ పోలీస్ సిబ్బంది ఆయుధాలు పెద్ద ఎత్తున మాయమయ్యాయి. రాజధాని ఇంఫాలలో గట్టి బందోబస్తు మధ్య ఉన్న చర్చిని సైతం కూల్చి వేయగల్గడం వెనక ఎవరి అండదండలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు . మణిపూర్ పోలీసులకు సహాయంగా భారత ప్రభుత్వం కేంద్ర బలగాలను పంపినా పరిస్థితి అదుపులోకి రాకపోవడానికి కేంద్ర ప్రభుత్వ వైఖరే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొర్రెపాటి రమేష్, మాదారపు ఉమాశంకర్ ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి లక్ష్మక్క, జానకి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడారు. ప్రజాసంఘాల నాయకులు రాధక్క, సైదమ్మ, నాగరాజు, సాగర్, ప్రభు, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# ధన్యజీవి నాగేందర్ రెడ్డి: కూనంనేని

చింతకాని, కెరటం న్యూస్

చింతకాని మండలం రాజకీయాల్లో కొన్ని సమయాల్లో కొన్ని పార్టీలతో పొత్తులు ఉంటాయని అలా అని కమ్యూనిస్టు సిద్ధాంతాలు మర్చిపోయారని కొంతమంది ప్రచారం చేస్తారని, అలాంటి సమయాల్లో ఎలక్షన్లు వేరు..ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్ల పార్టీ సిద్ధాంతం కట్టుబడి పని చేస్తామని కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు అన్నారు, శనివారం మండల పరిధిలోని వందనం గ్రామంలో సిపిఐ మండల మాజీ కార్యదర్శి, సీనియర్ నాయకులు బాల నాగేందర్ రెడ్డి సంతాప సభ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఆవుల మంగయ్య అధ్యక్షతన జరిగింది, తొలత నాగేందర్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మండలంలో పార్టీ పక్షాన క్రమశిక్షణ గల నాయకుడిగా నాగేందర్ రెడ్డి పనిచేశారని పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు, రైతుల పక్షాన కూడా అనేక ఉద్యమంలో పాల్గొని చురుకైన రైతు సంఘం నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని కొన్ని విషయాల ఈ సందర్భంగా గుర్తు చేశారు, గ్రామంలో పార్టీని బలమైన శక్తిగా తయారుచేసి పంచాయతీని గెలిపించారని తెలిపారు, పార్టీ పరంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని కోరారు, ఈ సంతాప సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు, తాటి వెంకటేశ్వర్లు, ఏపూరి రవీంద్రబాబు, జాగర్లమూడి రంజిత్ కుమార్, పోటు కళావతి, ఏపూరిలత, తాటి నిర్మల, విజయమ్మ, కూచిపూడి రవి,పగిడిపల్లి ఏసు, సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, అబ్బూరి మహేష్, అమర్లపూడి వెంకన్న, సర్పంచ్ నక్కన బోయిన సుజాత, నారా పోగు హేమ,పాతూరు వెంకటి, కొల్లి సీతయ్య, సుంకు కృష్ణారెడ్డి, సతీష్, పది మల వెంకట నరసయ్య,%దీ=ా% నాయకులు మంకెన రమేష్, బి రెడ్డి నాగచంద్రారెడ్డి, ఆవుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కిషోర్, కొప్పుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



# మీరేం చేస్తున్నారు?

వాళ్ళు సరే..
నీచులే దుర్మార్గులే క్రూరులే
మీరేం చేస్తున్నారు?

వాళ్ళు సరే..
అహంకారులే అభిజాత్యులే
అచ్చోసిన రేపిష్టులే
అధికారిక పాపిష్టులే
మీరేం చేస్తున్నారు?

దృశ్యం రంజుగా ఉందనుకున్నారా
బొమ్మ భలే బాగుందనుకున్నారా
ఉత్తమ ప్రేక్షక అవార్డు
అందుకుందామనుకున్నారా?
ఆ తల్లుల నిస్సహాయతలో
మీకు నవరసాలు కనపడ్డాయా?
ఆమెల కన్నీళ్లలో మీకు
వేదన తడి తగల్లేదా?
మీ ధైర్యనరం కరగడానికి
ఆ నగ్నత్వపు వేడి సరిపోలేదా?
మీరేం చేస్తున్నారు?

ఏమో... అనుమానమే
సొల్లు కార్చుకునే ఉంటారు
గుటకలు మింగే ఉంటారు
పెదాలు తడుపుకునేఉంటారు
మనసులోలోపలజి
త్రిబులెక్స్ చప్పట్లు కొట్టే ఉంటారు
మనసులోలోపల తీన్మార్
ఈలలు కూడా వేసే ఉంటారు

వాళ్ళు సరే..
ఇంతకన్నా మీరేం చేసారు

మీ తలా ఒక చేయి చాలు కదా
వాళ్ళనాపడానికిజి
మీ తర్జని చాలుకదా
వాళ్ళు భయపడడానికి
మీ ఉమ్మడి కేక చాలదా
వాళ్ళ గుండెలు అవిసిపోవడానికి
మీరు ఖాండ్రించిన
ఉమ్మి చాలుకదా
వాళ్ళు కొట్టుకుపోవడానికి

వాళ్లంతే..
మరి మీరేమిటి?

తరవాత ఓ ట్వీట్ పడేద్దాంలే
అనుకుని ఉంటారు
తరవాత ఓ లైక్ కొడదాం లే
అనుకుని కూడా ఉంటారు
వీలైతే ఓ విషాద గీతం రాద్దాం
అనుకునే ఉంటారు
కొవ్వొత్తులకు ఆన్లైన్లో
ఆర్డర్ చేసే ఉంటారు
మౌన కవాతుకు
పోలీసుల అనుమతికి
దరఖాస్తు పెట్టే ఉంటారు

వాళ్ల అదే
ఇంతకన్నా మీరేం చేసారు

కాపాడాలి నా దేశాన్ని
మీ మౌనుల గుంపునుంచి
కాపాడాలి నా దేశాన్ని
మీ నిస్సిగ్గ నిస్కంపూప్ ల నుంచి

వాళ్ళంతే
ఉచ్చలు పోస్తారు
చెప్పులు నాకిస్తారు
మలం తినిపిస్తారు
మీరేం చేస్తున్నారు..?

ఆమెలకు లేనివి దుస్తులే
మీకు లేనివి సిగ్గు లజ్జా
ఆమెలవి నగ్న దేహాలు
మీవి బరిబాత ఆత్మలు
మీ ప్రేక్షకత్వమే వాళ్ల అరాచకత్వం
మీ మౌనమే వాళ్ల దౌర్జన్యం
మౌన ప్రేక్షకులే
నిజ ద్రోహులు కదా
నిశ్శబ్ద నిర్లిప్తతే
నెత్తుటి బురద కత్తుల వరద కదా

వాళ్ళు సరే..
వ్యవస్థ సృష్టించిన రాబందులు
మీరు
జన్మత చీడపురుగులు
చచ్చిపోండి..!
కొత్త జాతి రవ్వంత
చీము నెత్తురుతో పుట్టకపోదు!

-ప్రసేన్
( మణిపూర్ పరేడ్
ప్రేక్షకుల కోసం)

